

# ఒకేజాతి పక్షులు

"అన్నపూర్ణ"
(కె.వి.శాస్త్రి)

కృష్ణా ఎక్స్‌ప్రెస్ విజయవాడ స్టేషన్ నుంచి గంట ఆలస్యంగా బయలుదేరింది ఆ రోజు.

"ఇది సికింద్రాబాద్ స్టేషన్ చేరేసరికి రాత్రి పదకొండు దాటొచ్చు."

"ఆ టైమ్‌లో సిటీబస్‌లు దొరుకుతయ్యా ?"

"దొరకవ్."

"టాక్సీల వాళ్ళను, ఆటోల వాళ్ళను—ఆఖరికి రిక్షావాళ్ళను కూడా మందలించే టైమటగా అక్కడ?"

"...అందుకని ఏం చేద్దాం?"

"ఈ రాత్రికి స్టేషన్‌కు దగ్గరగా వున్న ఏ హోటల్లోనో గది తీసుకొని..."

"ఏ రాయి అయితేనేం పళ్ళూడగొట్టుకోవటానికి... బాలానగరేగా— ఆటో మాట్లాడుకొంటే పావుగంటలో వెళ్తాం."

"అట్లాగే వెళ్దాం. సిటీకి బయలుదేరాక ఖర్చు తప్పుతుందా ?"

"మవ్వట్లా ఖర్చు... ఖర్చు అనుకొంటే నేను మధ్యలోనే దిగిపోతారా అబ్బాయ్...ఏదో బ్రతుకు తెరువును గురించి— నోరు తెరిచి అడిగావుకదా అని బయలుదేరాను. రేపు చలపతిగాడి కంపెనీలో ఉద్యోగానికి చేరేది మువ్వా, నేనా?"

"నేనే అనుకో... అయినా ఖర్చును గురించి నేను ఝడపడంలేదు బాబాయి. కాకపోతే అర్ధరాత్రి వేళ వెళ్ళి చలపతి అన్నయ్యవాళ్ళ నిద్ర చెడగొట్టడం ఎందుకా అనే ఆలోచిస్తున్నాను... నువ్వు మాత్రం చీటికి మాటికి కోపం తెచ్చుకోవద్దు బాబాయ్. ఏదో నాలుగుసార్లు హైదరాబాద్ వెళ్ళి వచ్చిన వాడివి, సిటీ బాగా తెలిసిన వాడివనే నిన్ను తోడు రమ్మన్నాను..."

"మువ్వు ఖర్చుల్ని గురించి వెనకముందు చూడవని నాకు మాత్రం తెలియదట్రా! ఏదో మాటవరుసకు అన్నాను... సరేగాని అబ్బాయ్, నీకు చదువు పెద్దగా లేదుగదా? చలపతిగాడి కంపెనీలో ఏం చేయగలుగుతావ్ మువ్వు ?"

"మొన్న చలపతి అన్నయ్య మన ఊరు వచ్చినప్పుడు నేనూ ఆ మాటే అన్నాను బాబాయ్. చదువు సంధ్యలు ఎందుకురా తెలివితేటలు కావాలి గాని. నావాడు అనుకొనే మనిషి మా కంపెనీలో వుండాలి. అందుకే నీకు వుద్యోగం ఇవ్వాలనుకున్నాను. అనవసర విషయాలు ఆలోచించక నేను చెప్పినట్లు హైదరాబాద్ వచ్చెయ్. వచ్చేటప్పుడు సిటీ తెలిసినవాళ్ళను ఎవర్నైనా తోడుతెచ్చుకో. లేకపోతే యిబ్బంది పడగలవు' అని అన్నాడు అన్నయ్య.

—ఒకతనికి పాతికేళ్ళవరకూ ఉంటాయ్. రెండో అతడు వడివయసులో వున్నాడు. కంపార్టుమెంటులో నా పక్కసీటులోనే కూర్చొని ఉన్నారు కనుక వాళ్ళ యిద్దరి సంభాషణ పొల్లుపోకుండా వినిపిస్తూనే వుంది నాకు. ఆ సంభాషణా సారాంశాన్ని అర్థం చేసుకున్నాను.

ఆ యువకుడి లాగానే నాకూ చలపతి లాంటి అన్నయ్య ఉండి, 'చదువు సంధ్యలు లేకపోతే మాత్రమేరా, నీకు మా కంపెనీలో ఉద్యోగం ఇస్తాను. వచ్చేసెయ్' అని బ్రతుకు భరోసా ఇస్తే...?...?!...!!—కొంత అసూయపడ్డాను అతడి అదృష్టాన్ని తలుచుకొని.

ఇక నా విషయానికొస్తే—డిగ్రీ సంపాదించాను. పేరు నమోదు చేయించుకొని సంవత్సరాల తరబడి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీ చుట్టూ తిరిగాను. అక్కడ నోట్లు తప్ప నోటి మాటలు పని చెయ్యవని అనుభవపూర్వకంగా తెలుసుకున్నాను. పోనీ,

పై వేస్‌గా ఏదైనా ఉద్యోగం దొరుకుతుందేమోనని ప్రయత్నించాను. ఫలించలేదు.

ఈలోగా అనుకోని అదృష్టంగా మా బజార్లో - అదీ మా ఇంటికి ఎదురుగా కొత్తగా కట్టిన మేడలో ఒక ఆఫీసు వెలిసింది. అందులో ఏమైనా అవకాశం దొరుకుతుందేమోనని అక్కడి గుమాస్తాలను పరిచయం చేసుకున్నాను. ఆఫీసరుగారు కనిపించినప్పుడల్లా 'గుడ్‌మార్నింగ్' చెప్పటం మొదలు పెట్టాను.

రోజులో అధికభాగం ఆఫీసులోనే కూర్చోవటం అలవాటు చేసుకున్నాను. 'గ్రాడ్యుయేట్‌వి కద? అనుభవం వస్తుంది' అని నెమ్మది నెమ్మదిగా రికార్డువర్కు చెప్పటం ప్రారంభించారు గుమాస్తా సోదరులు. వాళ్ళు పని చెప్పటం నాకెంతో ఆనందంగా ఉండేది ... నేను ఆఫీసులో కూర్చొని పని చేయటం అడపదడప ఆఫీసరుగారూ చూస్తూనే ఉన్నారు.

ఇలాంటి జీత భత్యాలు లేకుండా నా చేత పని చేయించుకుంటున్నందుకు అప్పుడప్పుడు బాధ పడుతూండేవాళ్ళు గుమాస్తా పెద్దలు. 'డెయిలీ వేజెస్ క్రింద ఎవర్నీ పెట్టుకొనే అవకాశం లేదు ఇక్కడ. లేకపోతే నీకు ఎంతో కొంత 'పేమెంట్' ఇస్తూనే ఉండేవాణ్ని' అని ఆఫీసరుగారి సానుభూతి వాక్యాలు.

అలా కొద్ది నెలలు గడిచాక ఆఫీసరుగారికి ప్రమోషన్ వచ్చింది. ఆయన ఇప్పుడు హెడ్ ఆఫీసు(హైదరాబాద్)లో ఉంటున్నారు. ప్రస్తుతం నేను హైదరాబాద్ వెళ్తున్నది ఆఫీసరుగారితో పని ఉండే ... ఉదయం గోల్కొండ ఎక్స్‌ప్రెస్ కొద్దిలో తప్పిపోయింది. ఎక్కడో వరదలవలన కోణార్క క్యాన్సిల్ అయింది... రేపు ఉదయమైనా నేను తప్పక ఆఫీసరుగార్ని కలుసుకు తీరాలి ... అందుకే కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరాను... ఈ రాత్రికి సికింద్రాబాద్ స్టేషన్‌లో కాలక్షేపం చేసి రేపు ఉదయం ఎలాగోలా ఖైరతాబాద్ చేరి - నా పని నెరవేర్చుకోవటంగా నిర్ణయించుకున్నాను కూడా.

ట్రైయిన్ డోర్నకల్‌లో ఆగినప్పుడు నేను సీటు మారాను. ముఖ్యంగా నా ప్రక్కన వాళ్ళ ఇద్దరి ధోరణి భరించలేకే అలాచేశాను ... బండి కదిలాక నా మనసు భవిష్యత్తును గురించిన తీయని ఆలోచనలతో నిండిపోయింది.

ఈలోగా పన్నెండు పదమూడేళ్ళుంటాయ్, ఒక కుర్రవాడు గుడ్డపీలిక ఒకటి పట్టుకొని ఆ బెంచీక్రింద ఈ బెంచీ క్రింద దూరి దాంతో నేల (కంపార్ట్‌మెంట్) తుడవటం మొదలేశాడు.


ఆ కుర్రవాణ్ని చూడగానే నాకుఅనుమానం కలిగింది. వాడు ఏదో మాస్టరుప్లానే వేశాడనుకున్నాను. కంపార్టుమెంట్ నిండా వేరుశనక్కాయతొక్కలు, బత్తాయి తొక్కలుతో నిండివున్న మాట యదార్థమే. అయినా దాన్ని శుభ్రపరచవలసిన అవసరం వాడికేమిటి? రైల్వే డిపార్టుమెంటువాళ్ళు నియమించిన స్వీపర్లు అంతమంది వుండగా వీడి దేంఖర్మ? ఏమైనా అపర గాంధీమహాత్ముడా! లేదు... లేదు... అందరికీ నమ్మకం కలిగించి ఏబ్యాగో సూటికేసో పట్టుకొని చక్కగా కంపార్టుమెంటు మారిపోతాడు. లేకపోతే ఏ ఆసామీ జేబో మెల్లగా కత్తిరించి గుట్టు చప్పుడు కాకుండా ఉడాయించేస్తాడు. నిజంగా ఇంత చిన్న వయసులో ఎంతటి తెలివితేటలు? వీడు పెద్దవాడైతే నట్వర్‌లాల్‌ను మించిపోగలడు! నాకు మాత్రం వాణ్ని ఈ చెంపా ఆ చెంపా వాయించి కంపార్టుమెంటు నుంచి తరిమివెయ్యాలనిపించింది. కానీ, మిగతా ఎవరూ వాణ్ని గురించి పట్టించుకున్నట్లే లేదు... కందకు లేని దురద కత్తిపీటకా? అయినా నా దగ్గర ఏమున్నయ్యని పోతయ్యని భయపడటానికి?

కంపార్టుమెంట్ ఆ చివరనుంచి ఈచివరి వరకు ఊడ్చి వచ్చి... లేచి నిలబడి అందరికీ నమస్కారం చేసి, "అయ్యా, అమ్మా... తల్లిదండ్రులు లేని అనాథను... మూడు రోజులనుంచీ అన్నం లేదు...ధర్మం చేయండి బాబూ." అని అందర్నీ అడగడం మొదలు పెట్టాడు.

నా మనసు చివుక్కుమన్నది. వీడు దొంగ మోసగాడు కాడన్నమాట... అనాలోచితంగా తొందరపడి ఒక నిర్ణయానికి రావటం... అంతకన్నా బుద్ధితక్కువ పని మరొకటి లేదనుకున్నాను. ఇప్పుడు చూస్తుంటే... మా కంపార్ట్‌మెంట్ ఎంతో శుభ్రంగా వుంది. ఆ కుర్రవాడు కష్టపడి ప్రతిఫలం అడుగుతున్నాడు. తల్లిదండ్రులు లేరట, మూడు రోజులైందిట తిండిలేక! అతణ్ని చూస్తుంటే ఏమిటో జాలి, సానుభూతి... నేనేమిటి నాలాగే అందరూ చూశారు అతడివైపు.

ప్రత్యేకత ఏమిటంటే నేను చూస్తుండగా ఒక్కళ్ళు ఓ పది పైసలు అతడికి వేసిన పాపాన పోలేదు. ఆఖరికి చిల్లరలేని కారణంగా నేనూ అతడికి ఏమీ ఇవ్వలేకపోయాను.

మూడు రోజులుగా తిండి లేకపోయినా శారీరకంగా కష్టపడ్డాడు. కానీ, ఏమీ గిట్టుబాటు కాలేదు. పక్కగా వెళ్ళి దిగులుగా నిలబడిన అతణ్ని చూస్తుంటే-నా మనసులో ఏమిటో అలజడి మొదలైంది. వాస్తవంగా ఆలోచిస్తే ఈ లోకంలో మంచితనానికి, నిజాయితీకి బొత్తిగా విలువ లేకుండా పోయిందేమో అనిపిస్తోంది. మనిషి సుఖంగా బ్రతకటానికి మోసం, దౌర్జన్యం తప్ప వేరు మార్గం లేనట్లే తోస్తోంది. యదార్థానికి ఆ కుర్రవాడు కంపార్టుమెంట్ ఆ చివర్నుంచి



పెండ్లి ముందు, తర్వాత



వ్యక్తిగత గుప్తరోగములకు శాస్త్రీయమైన చికిత్స, జీవితంలో ఆరోగ్యమునకు, యవ్వనమునకు ఉత్తమ చికిత్స చేయుదురు.

భారత ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్ట్
Dr. RAI
(GOVT.REGD.)
ఉ. 9.00 నుండి 1 గం. వరకు సా. 4 నుండి రాత్రి 8.30 వరకు
ఆదివారం సెలవు లేదు.
రాయ్ మెడికల్ హాల్
ESTD (1950)
అలంకార్ థియేటరు ... గాంధీనగర్
విజయవాడ-3. Ph: 74658

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు
★ ఫుల్‌వాయిల్, హాఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియా లాన్సు
★ స్కూలు యూనిఫారంలు ... వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షో రూమ్
J.D. హాస్పటల్ రోడ్డు
గవర్నరుపేట ... విజయవాడ - 2.

శాస్త్ర ప్రయోగము - వైద్యుని సత్యము
సెక్సు హాస్పటల్



దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!
డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P
గవర్నరుపేట, మ్యూజియం రోడ్, విజయవాడ.2 (A.P.)
మున్నాదులకు ప్రత్యేక చికిత్స

Phone No. 63753
బ్రాంచి : Dr. A. V. Ramana
(Sex Specialist)
కోటగుమ్మమ్, గోదావరి స్టేషన్ దగ్గర
అజంతా హోటల్ ఎదుట, రాజమండ్రి.


# ఒకే జాతి పక్షులు

ఈ చివరికి ఊడ్పు కాకుండా ఏ కుంటివాడి గానో, గుడ్డివాడిగానో నటించినట్లయితే ఎంతో కొంత గిట్టుబాటయ్యేది. గప్‌చిప్‌గా ఎవరి జేబునో కత్తిరించినట్లయితే చేతినిండా డబ్బు... అయితే అతడు అలా చేయడు, చేయలేడు. కారణం— ఈ లోకంలో కొందరు అమాయకులలానే వాడూ మంచినీ, మనసునూ నమ్ముకున్నవాడు. అందుకే బ్రతకలేనివాడు.

మా కంపార్టుమెంటులో చచ్చిపోయిన తన ఆశలను తిరిగి పునర్జీవింపజేసుకోనే వ్యర్థ ప్రయత్నంలో పడ్డాడు గానీ— ప్రక్క కంపార్టుమెంటులోకి వెళ్ళాడు ఆ కుర్రవాడు.

అతడు వెళ్లిన దిక్కే కాసేపు చూసి తిరిగి నన్ను గురించి నేను ఆలోచించుకోవటం మొదలు పెట్టాను.

* * *

అనుకున్న ప్రకారమే మర్నాడు ఉదయం పదకొండు గంటల ప్రాంతంలో నేను ఆఫీసరు గార్ని కలుసుకోగలిగాను, ఖైరతాబాద్‌లోని వాళ్ళ ఆఫీసులో. ఎందుకంటే ఆయన ఇంటి అడ్రసు నాకు తెలియదు. అదృష్టం బావుండబట్టి శలవు పెట్టటంగాని, టూర్‌కు వెళ్ళటంగాని చేయలేదు.

"విశ్వం, నువ్వా!... రావోయ్... రా ... రా..." చూసి సాదరంగా లోపలికి పిలిచారు నన్ను. ఆ సమయంలో నా ఆనందానికి పట్ట పగ్గాలేలేవు. తర్వాత, "ఏం చేస్తున్నావ్, ఎక్కడుంటున్నావ్ ?" అంటూ కుశల ప్రశ్నలు వేశారు. చివరికి, "ఏ పని అయినా సిన్సియర్‌గా చేసే నీకు ఉద్యోగం ఇంతవరకు దొరకలేదా !...ఓనమాలు రాని వాళ్ళు సైతం ఇట్టే ఉద్యోగాలు సంపాదించేస్తున్నారు?...ఉద్యోగం రాకపోవటం నీ బ్యాడ్‌లక్కే కాదు విశ్వం, ఈ దేశం దౌర్భాగ్యం కూడానోయ్"— అంటూ తన సానుభూతి తెలిపారు.

ఆఫీసరుగారే అలా మాట్లాడటంతో నాకెంతో గుండెధైర్యం వచ్చింది. వెంటనే నేను వచ్చిన పనేమిటో బయట పెట్టేశాను, అదే అదునుగా భావించి.

నేను చెప్పింది విన్న ఆఫీసరుగారి ముఖ కవళికలు చటుక్కున మారిపోయాయి.

"సారీ విశ్వం ! మా డిపార్టుమెంట్‌లో— ఇన్ని రోజులుగా నువ్వు ఉచితార్థంగా పని చేస్తున్న ఆఫీసులోనే— ఉద్యోగం ఖాళీవచ్చిన మాట నిజమే. కానీ, అది ఎప్పుడో రిజర్వ్ అయిపోయింది ... మీ జిల్లా మినిష్టరుగారి రికమండేషన్ ఎవరో ముందే పట్టేశాడు ... ఇక, ఇంటర్వ్యూ భాగోతాలను గురించి నీకు తెలియందేముంది ? షరా మామూలుగా జరిగిపోతయ్. ఒక్క నిజం చెప్పనా విశ్వం, న్యాయం, ధర్మం అంటూ మడి కట్టుకొని కూర్చొంటే పనులు కావయ్యా ఈ కాలంలో ...ఏ రాజకీయ నాయకుడినో పట్టుకోవాలి. అంతో ఇంతో సమర్పించుకోవాలి. అనుకున్నది సాధించాలి. ఏదో పెద్ద హోదాలో ఉన్నాను కదా అని కొండంత ఆశ పెట్టుకొని నా దగ్గిరికి వచ్చావ్ ... కాని, నేనేమీ చెయ్యగలిగే స్థితిలో లేను ప్రస్తుతం..."

—ఆఫీసరుగారు ఇంకా ఏమో చెబుతూనే ఉన్నారు. కానీ, నేనే ఆయన మాటలు వినలేక బయటికి వచ్చేశాను.

నాకే ఆర్థిక స్తోమత్తు ఉండి ఉంటే పోస్టుగ్రాడ్యుయేషన్ చేసే వాడిననీ, ఏ రాజకీయ నాయకుడి పలుకుబడో ఉంటే ఇంత కాలంపాటు ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసు చుట్టూ పిచ్చికుక్కలా తిరిగేవాణ్ని కాననీ ఆఫీసరు గారికి తెలియదా ? తెలుసు ... కేవలం తాను తప్పించుకోవటం కోసం ఏదో హితబోధ చేశారు. అంతే.

గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ తిరిగివస్తుండగా నాకు రాత్రి ఆ కుర్రవాడు గుర్తువచ్చాడు.

నేను అతడంటే జాలిపడ్డాను, సానుభూతి వ్యక్తం చేశాను. కానీ, పైసా కూడా దానం చేయలేకపోయాను, చిల్లరలేని కారణంగా ... తర్వాత అతడు నీతి, న్యాయం వదులుకుంటే తప్ప ఈ లోకంలో హాయిగా బ్రతకలేడని అనుకున్నాను.

అలాగే ... నా గురించి ఆఫీసరుగారు ... ఆవేదన వ్యక్తం చేసీ తన నిస్సహాయతను తెలిపారు. లంచాలు మేపి, ఇన్‌ఫ్లుయన్స్ చేయించితేగాని ఈ కాలంలో ఉద్యోగం దొరకదని సలహా యిచ్చారు.

ఆ కుర్రవాడి విషయంలో నేను. నా విషయంలో ఆఫీసరుగారు — మా అంచనాలు ఒకటే...

రాత్రి కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో కుర్రవాడు కనిపిస్తాడేమోనని చూశాను ... ఎందుకంటే మేమిద్దరం నీతిని, న్యాయాన్ని నమ్ముకున్న వాళ్ళం—అంతకుమించి బ్రతకలేనివాళ్ళం.